
# ఆత్మార్పణ

బి. నాదమునిరాజు



"అమ్మా! అమ్మా!"

కృష్ణమూర్తి దబ దబ తలుపు బాదాడు.

రోజూ తను లేచేసరికల్లా స్నాన పూజాదులు పూర్తిచేసుకొని హాల్లో రాట్నం ముందు కూర్చొని వుండేది తన తల్లి. కొద్దిగా పాలిపోయినట్లున్నా తెల్లటి ఆమె వదనంపై విశాల ఫాలభాగాన దమ్మిడీ ప్రమాణంతో ఎర్రటి కుంకుమబొట్టు తళ తళా మెరుస్తూండేది. ప్రొద్దు పొడిచిన తర్వాతగాని ఏనాడూ నిద్రలేవని తను గదిలోనుంచి బయటికి వస్తూవుంటే చిరునవ్వు చిందించేదామె. అన్నపూర్ణలాంటి ఆమెకు తను మనసులోనే రోజూ నమస్కారాన్ని అర్పించుకునేవాడు. తన దినచర్యలో మొట్టమొదట తల్లి ముఖం చూడటం—ఆమెకు నమస్కరించటం సహజమైంది.

కృష్ణమూర్తి చేతిగడియారం వైపు దృష్టిని సారించాడు.

గడియారంలోని రెండు ముల్లులు ఒకదాని కొకటి అభిముఖంగా వుండి తొమ్మిదీ పదిహేను నిముషాలను సూచిస్తున్నవి.

"అబ్బా! ఎంత ఆలస్యంగా లేచాను!" అనుకున్నాడు కృష్ణమూర్తి.

రాధ మాటలు విన్న అతని హృదయం వ్రక్కలైంది. పాతికేళ్ళ జీవితంలోనూ

సంఘం దృష్టిలో ఆమె పతిత. అయినా ఆమె పవిత్రురాలే. దానికి ఆమె అంతరాత్మయే సాక్షి.

కన్న కొడుకుమీద ఆశపెట్టుకొని, దుఃఖం అంతా దిగమ్రింగి, కొడుకు ఆనందమే తన ఆనందంగా భావించి, ఆ కొడుకు సుఖమే కాంక్షించి చిరునవ్వుతో ప్రాణం అర్పించే తల్లికి మాత్రమే ఆమె హృదయం అవగతం అవుతుంది.

తనేవాడూ క్రిందటి రాత్రిలా బాధపడలేదు! ఏ తెల్లవారుజామునో ఆలోచనలతో అలసి కన్ను మూశాడు. అందుకనే యింత ఆలస్యం.

"అమ్మా! అమ్మా!" కృష్ణమూర్తి తన కంఠస్వరాన్ని హెచ్చించి తలుపుమీద మరింత గట్టిగా బాదాడు.

కాని లోనుంచి కనీసం అలికిడయినా వినిపించలేదు!

కృష్ణమూర్తిలో ఆత్రుత యినుమడించింది. ఏదో శంక, మరేదో భీతి అతని మనసు నావరించుకున్నవి. గది తలుపులు బలహీనమయినవి. జాజి చెక్కలతో అంగుళంపాటి మందంతో మాత్రమేవున్న ఆ తలుపులు కృష్ణమూర్తి చేతి సత్తువకు రెండుగా భిన్నమయి దూరంగా పడినవి!

గదిలోని దృశ్యం కృష్ణమూర్తిని విభ్రాంతుణ్ణి చేసింది!

సతీసమేతుడైన శ్రీరామచంద్రుని పటం— నరసనే కాంతిరహితంగా వెలుగొందే కొడిగట్టే దీపం — పటముముందు సాష్టాంగ నమస్కారం చేస్తున్నట్లు బోర్లగిల పడుకున్న తన తల్లి—.

కృష్ణమూర్తి చైతన్యరహితుడై శిలాప్రతిమలా రెండు క్షణాలు స్తబ్దుడుగా నిలుచుండి, ఆ తర్వాత హఠాత్తుగా స్పృహ వచ్చినవాడిలా ఒక్క అంగలో తల్లిని సమీపించి "అమ్మా! అమ్మా!" అని ఆక్రోశిస్తూ జానకమ్మను కదిపాడు.

జానకమ్మ ప్రాణ వాయువులు అనంత వాయువుల్లో ఎప్పుడో లీనమయినవి!

మడతలుబడ్డ కాగిత మొకటి ఆమెను కదిపినప్పుడు చిరుగాలికి రెప రెప లాడుతూ కనుపించింది.

భగవానుని ముందు మినుకు మినుకుమని వెలుగుతున్న దీపము కూడ ఆ చిరుగాలికే ఒక్కసారి గప్పుమని వెలిగి ఆరిపోయింది.

కృష్ణమూర్తి వణుకుతున్న చేతులతో ఆ వుత్తరం అందుకున్నాడు. కళ్లనిండా భాష్పకణాలను చేతితో తుడుచుకుంటూ మసకబారుతున్న తన కళ్లతో ఆ కాగితాన్ని పరికించి చూచాడు!

ఆత్మహత్యకు ముందు తనతల్లి తనకు వ్రాసిన వుత్తర మది!

ముత్యాల్లాంటి అక్షరాలతో నాలుగైదు

# ఆత్మార్పణ

పేజీలున్న ఆ వుత్తరం అంత విచారంలోనూ అతనికి విస్మయం కల్గించింది. కృష్ణమూర్తి వుత్తరం చదువుకోసాగాడు—.

"కృష్ణా!

పాతికేళ్ల క్రిందట యీ అభాగ్యజీవి తాలానే బలవన్మరణానికి గురికావలసివచ్చి వెంట్రుక వాసిలో తప్పించుకొంది. కాని లలాటలిఖితం తప్పించుకోరానిదేమో! మానవమాత్రుల ప్రయత్నాలు ప్రయత్నాల వరకే నని ఫలితాల నిర్ణయం పరమేశ్వరునిదేనేమో! క్రితం రాత్రి ఎనిమిది గంటలవరకు యీ ఆత్మహత్యా ప్రయత్నం కనీసం నా వూహాలోకైనా రాలేదు. బావివద్దనుండి చేద తెచ్చేందుకు నేను పెరడులోనికి వచ్చాను.

బహుళపంచమినాటి పన్నటి వెన్నెల్లో పెరటి గోడ కటువైపు రాధ, యిటువైపు నీవు నిలుచుని మాట్లాడుకుంటున్నారు. కన్నీరు నిండిన గొంతుకతో, గద్గద స్వరంతో రాధ తన తండ్రి నిర్ణయాన్ని నీకు వివరించటం నేను విన్నాను! ఒక్కసారిగా వెయ్యి పిడుగులు నా నెత్తిన పడ్డట్టు, నా కాళ్ల క్రింద భూమి వ్రక్కలై క్రుంగిపోతున్నట్టు నేను విలవిల్లాడాను. మరో క్షణమైనా అక్కడ నేను నిలుచోకుండా, రాధకు నీవు యిచ్చే జవాబు వినేందుకైనా ఆశించకుండా సంధించి విడచిన బాణంలా నా గదిలోకి వచ్చిపడ్డాను.

"అత్తయ్య పతితురాలట! మీరు ఆమె నుంచి వేరయితేనే మా నాన్న యీ పెళ్లికి అంగీకరిస్తారట". ఆ మాట అంటూన్నప్పుడు రాధ ఎంతో బాధ పడిందని ఆమె కంఠస్వరమే చెబుతోంది. అయినా ఆ పలుకులు శూలాల్లా నా హృదయంలో గ్రుచ్చుకుపోయింది. నలుదిక్కులనుంచి ఏవేవో అదృశ్య శక్తులు ఆ పలుకుల్నే పలుమార్లు నన్ను వుద్దేశించి అంటున్నట్టు—అందుకు బెంబేలు పడుతున్న నన్ను వికృత వికటాట్టహాసంతో అపహాస్యం చేస్తున్నట్టు అనిపించింది.

ఎవరికోసమైతే ధైర్యాన్ని చిక్కబట్టుకొని ప్రపంచానికి వెరువకుండా అనుదినం ఆత్మసంఘర్షణతో సతమతమవుతూ జీవించానో, ఎవరికోసమైతే సర్వస్వం అర్పించి వారి వున్నతిని చూచి ఆనందంతో పరవశం కావాలనుకున్నానో, ఎవరికోసమైతే వ్యక్తిత్వాన్నే చంపుకొని అహరహం భగవానుణ్ణి గురించి వారి అభ్యుదయంకోసం ఆరాటపడ్డానో—అలాంటి ఏకైక పుత్రుని జీవితానందానికే పెద్ద అడ్డంకిగా నిలుచుని అతడి జీవితాన్ని దుఃఖభాజనం చేసేందుకు ఏ తల్లి యిచ్చగించుతుంది కృష్ణా!

ప్రఖ్యాత చిత్రకారులు మాధవరావుగారు మీ తండ్రియే యని నేటికీ నీవు భావిస్తున్నావు గదూ!

నీవు నన్నెం ప్రేమించేవాడివో నాకు తెలియ దనుకున్నావా? మాతృమూర్తిగా నీ ప్రేమకు నేను పులకరించిపోయేదాన్ని. ప్రతి రోజూ వుదయం నన్ను చూస్తూనే నీవు ఒక క్షణంపాటు కళ్లు మూసుకునే వాడివి. ఆ క్షణంలో నీ ముఖంలో కనుపించే నిశ్చలత, ఆరాధన, గౌరవభావము ఎప్పుడూ నా కళ్ల ముందు మెదులాడుతూనే వుంటవి.

మన జీవితగాథ, నీ జనన రహస్యం వ్యక్తుడవైన నీ కెరింగించాలని రెండు మూడేళ్లుగా రోజూ అనుకుంటూనే వున్నాను. కాని ధైర్యం చాలలేదు! ప్రశాంతమైన సరోవరంలో గులకరాళ్లను గ్రుమ్మరించటం ఎందుకని ఏ రోజు కారోజే అనుకొని వాయిదావేసుకొనేదాన్ని.

కాని.......నేడు.......నాకోసం గాకున్నా, నీ భవిష్యత్తుకోసమైనా యథార్థ విషయాలను మేలి ముసుగు లేవీ లేకుండా నీ ఎదుట పెడ్తున్నాను. తాపీగా ఆలోచించిన తర్వాత కూడ యీ దీనురాలిది తప్పేనని నీవు భావిస్తే నన్ను మనసారా క్షమించు! ఈ అభాగ్యురాలి కడుపున బడటమే నీ నేరమని క్రుంగిపోకు! అదంతా భగవదేచ్ఛ! నీవు, నేను నిమిత్తమాత్రులమే కదూ!

ఎన్ని మాటలైనా నా ఆవేదనను వెలువరించుటకు సరిపోవని తెలిసినప్పుడు ఎందుకీ వుపోద్ఘాతాలతో కాలహరణం? విషయంలోకి వస్తున్నాను.

రాధ చెప్పిందీ, మీ కాబోయే మామగారి పలుకులూ సత్యమే కృష్ణా!

సాంఘిక దృష్టిలో నేను నిజంగా పతితురాల్ని. కాని నా అంతరాత్మకు నేను పవిత్రురాల్ని. అంతరాత్మల విలువ యీ యాంత్రిక యుగంలో ఏపాటిది?

ఇరవైయారు వసంతాల క్రిందటిమాట— పదిహేడో వసంతాన్ని అప్పుడే చూచిన నాలో మధుర భావనలు, కాంక్షలు మోసులెత్తుతున్నవి. ప్రశాంత సరోవరంలాంటిది నిర్మల. కాని మా చిట్టితల్లి జలపాతం వంటిది అనేవారు సహజంగా భావుకులైన తండ్రిగారు! వలసినంతకంటె నాలో చురుకుదనం పాలెక్కువని, ఆడపిల్లగాబట్టి సంబాళించుకొని మరి కొంతైనా నెమ్మదిని అలవరచుకోకపోతే కష్టమని తల్లి కూకలేసేది!

పెళ్ళయిన సరిగా ఏడాదికే నిర్మలక్కయ్య

పురుడు బోసుకుంది. అక్కయ్య ప్రసవ వార్తను విన్న బావ రెక్కలు గట్టుకొని వ్రాలాడు. అక్కయ్య ప్రసవము, కాలేజి లెక్చరర్ అయిన బావకు వేసవికాలపు శలవుల ప్రారంభం—రెండూ ఒకే రోజు జరిగినవి.

కాళ్ళూ ముఖం కడుక్కొని పురిటింట్లో కొచ్చి చిగురుటాకులాంటి పాపను మొదటి సారిగా మాతృమూర్తియైన ఆనందాతిరేకంతో కూడిన వుదాత్త స్వరూపాన్ని సంతరించుకున్న అక్కయ్యను చూస్తున్న బావతో, "బావా! నీ పొగరు అణుగుతుంది! ఆడపిల్లల్ని ఎగతాళి చేయడంలో మీరు ప్రవీణులుగా! ఇక లెక్క బెట్టుకోండి! దిస్ ఈజ్ నెంబర్ వన్!" అన్నాను నేను.

అక్కయ్య ముసి ముసి నవ్వులు ఒలక బోసింది.

ఓటమిని అంగీకరించని బావ, "అయితే రేపు తమరు మా తమ్ముణ్ణి ముందే జాగర్త పడమని తర్వాత వివాహం చేసుకుంటా రనుకుంటాను" అన్నాడు.

"పో! బావా!" సిగ్గు ముంచుకొచ్చిన నేను ముఖం ఎర్రగా జేసుకొని తుర్రుమంటోంటే బావ నా వైపు చూస్తూ నిలుచున్నాడు.

వయస్సు నాలో తెచ్చిన మార్పో, లేక బావ దృష్టుల్లో ఏదైనా క్రొత్తదనం వుందో కాని అతని చూపులు నాకు వింతగా అవుపించాయి.

గత ఏడాది నిర్మలక్కయ్య పెళ్ళయిన క్రొత్తలో సుబ్బారావు బావతో నేను విపరీతంగా సరసమాడేదాన్ని. నేను పెట్టే యాగీని భరించలేక అత డప్పుడప్పుడు చేతులెత్తి నమస్కారం చేసేవాడు కూడా! అమ్మ కేకలు, అప్పుడప్పుడు నిర్మలక్కయ్య చిరుకోపాన్ని ప్రదర్శించే చూపులు, అడపా దడపా నాన్నగారు కూడ కన్నెర్ర చేయటం,— జరిగింంటే చాలు నా చిలిపితనం, అల్లరి యే స్థాయిలో వుండేదో అర్థం చేసుకొనేందుకు! కాని.....సంవత్సర కాలం నాలో ఎంతో మార్పుతెచ్చింది.! గంటలతరబడి వాగుతూ బావ సరసన కూర్చుంటున్న నా కిప్పుడు బావతో మాట్లాండేందుకే సిగ్గు ముంచు కొస్తోంది. మానసికంగానేకాదు, శారీరకంగా కూడా నిర్మలక్కయ్య బలహీనురాలు! అందులో మొదటి కాన్పు! ఎప్పుడు జబ్బుగా ఉన్నట్లు మూల్గుతూ వుండేది. పైగా బిడ్డకు తల్లి పాలు లేదు. అందుచేత అమ్మ కాలమంతా అక్కయ్య గదిలోనే గడిచిపోయేది. వంటపని, నాన్నకు, బావకు భోజన పానీయాదులు చూచే బాధ్యత అంతా నాపైనే బడింది. నాన్న ఆఫీసు పనితోను, క్యాంపులతోను సతమత మవుతూ, వూర్లో వున్నప్పుడు యేదో ఒక వేళకు వచ్చి భోజనమయిందని అనిపించేవాడు. ఇంక పనిలేని బావ నా కన్నోదురుగుండా ఎల్లప్పుడూ కన్పించేవాడు. ఏదో పుస్తకమో మేగజైనో చేతబట్టుకొని వున్నా అతని దృష్టి ఎల్లప్పుడూ నామీదనే నడయాడుతూ వుండేది. బావ చూపుల్లో ఏదో తీరని ఆశ, మరేదో ఆకాంక్ష ఎల్లప్పుడూ లాలస పూరితములై వుండేవి! భోజన సమయములోను, మరేవస్తువునైనా అతనికి నేను అందించ బోతున్నప్పుడు అతను కావాలని నాచేయి తగులుతున్నట్లు నా కనిపించేది.

మొదటిసారిగా జీవితంలో నాకు సుతి మెత్తని సంకట పరిస్థితి ఏర్పడింది! బావ ప్రవర్తన మరోలా వుందని అమ్మతోగానీ, అక్కయ్యతోగానీ నే నేలా చెప్పను? నిన్న మొన్నటి వరకు యే సిగ్గూ, బిడియమూ లేకుండా అతనితో సరాగాలాడుతూ యాగి చేసిన నేను బావ నావైపు అదోలా చూస్తాడని ఫిర్యాదు చేయుటం యేమంత సబబుగా వుంటుంది? అసలు బావ ప్రవర్తన మామూలు గానే వుండేమో! యవ్వనం నాలో ఏదో క్రొత్త వికారాన్ని సృష్టించి తనీలా భావించుకునేందుకు కారణభూతమైందోమోనని కూడా అనుకున్నాను నేను!

అది వేసవి కాలపు రాత్రి. అమ్మ అక్కయ్య గదిలో పడుకొని వుంది. బావకు తలవాకిటి వద్ద మంచంవేసి, నేను పెరటి తలుపుదగ్గ సన్నజాజి పందిరి క్రింద మంచం వేసుకొని పడుకొని వున్నాను. నాన్నగారుంటే వారి మంచం కూడా నా ప్రక్కనే వుండేది కాని వారు క్యాంపుకు వెళ్లారు. పగలంతా యింటి పనులతో సతమతమవటం, సిందార బోసినట్టున్న వెన్నెలకు సన్నజాజుల పరిమళం తోడై చల్లని గాలి హాయిని గొలుపుతూ వుండటం చేతనూ నా కెప్పుడో నిద్ర ట్టింది!

వెచ్చని దీర్ఘమైన వుచ్ఛ్వాస నిశ్వాసాలు, నా శరీరం మీద ఏదో మధుర స్పర్శ—అర్థ మెలుకవలో యేదో తియ్యటి కలగా భ్రమించాను. కాని రెండు బలమైన హస్తాలు నన్ను పొదివి పట్టుకోవడంతో వులిక్కిపడి కళ్ళు తెరచి చూచాను. నేను బావ బాహుబంధం మధ్య చిక్కుబడి వున్నాను! బావ కళ్ళు ఎర్రగా జ్యోతుల్లాగున్నవి. మనిషంతా దయ్యం పట్టినవాడిలా వణికిపోతున్నాడు! ఎప్పుడూ చెదరని అతని తలవెంట్రుకలు కకావికలుగా పడి వున్నవి. నేను నా శక్తినంతా కూడగట్టుకొని అతనినుంచి విడివడడానికి ప్రయత్నిస్తూ "బావా! ఛీ! ఏమిటిది! ఈ పశుకృత్యం మానావా లేక కేకలుబెట్టి అక్కయ్యని, అమ్మని పిలవమంటావా?" కిరాతకుని పాలబడ్డ భీతహరిణిలా విలవిల్లాడాను. అతని బారినుంచి విడిపించుకోవాలని ప్రయత్నించి విఫలనయ్యాను!

* * * *

ఆ శేష రాత్రంతా కన్నీటితో జాగారం చేశాను నేను. తెల్లారే సరికల్లా నాతలగడంతా కన్నీరుతో పూర్తిగా తడిసిపోయింది. హైందవ



స్త్రీ రక్తం నాలో ప్రవహిస్తోంది. సీతా, సావిత్రి, అనసూయలు నా ఆదర్శాలు. పతితనైన నేను బ్రతికి ప్రయోజన మేమిటి? నా మానసిక బలహీనత వల్లనే యింతపని జరిగిందనిపించి నన్ను నేను తిట్టుకున్నాను. ప్రాణానికి ప్రాణంగా నన్ను ప్రేమించే నిర్మలక్కయ్యకు నా ముఖమెలా చూపను? పేరుకేగాదు శీల సౌభాగ్యానికి కూడా అరుంధతి యైన అమ్మనెలా దరిజేరటం? తెల్లవారు తూనే విపరీతమైన తలపోటు నభినయిస్తూ నాన్నగారిగదిలో ముసుగు బిగదన్ని పడుకున్నాను. కాని, విచిత్రం— అభినయం నిజమైంది. ఆ మధ్యాహ్నంనుంచే విపరీతమైన తలపోటు ప్రారంభమయి వళ్లంతా సలసల కాగిపోతున్నట్లు జ్వరం కూడ వచ్చింది. మూడు రోజుల్లో మూసిన కన్ను తెరువలేదు. అమ్మా నాన్నలు, అక్కయ్య, బావ నా అస్వస్థతకు మొదట విస్తుపోయి, ఆ తర్వాత ఎంతో గాభరాపడి డాక్టర్ల చుట్టు తిరిగారని తర్వాత తెలిసింది!

సుఖదుఃఖాలను సమానంగా కాలగర్భం తనలో లీనం చేసుకొని నిర్లిప్తంగా సాగుతూ వుంటుంది.


సుబ్బారావు బావ తనున్న పదిహేను రోజుల్లో యెన్నోసార్లు నాతో మాట్లాడాలనీ నా కేదో చెప్పాలని ఆరాటపడ వాడిలా అవుపించాడు కాని, నేను పురుగు దులిపివేసినట్లు అతన్ని దగ్గరకు కూడ చేరనియలేదు! ఆనందానికి నా జీవితం దూరమైంది. తియ్యటి వూహా గానాలు నా బ్రతుకు కరువయిపోయినవి. ఉజ్వల భవిష్యత్తు మరిక ప్రాణికి గగన కుసుమమే అనుకున్నాను. వీలున్నప్పుడల్లా ఒంటరిగా కూర్చొని కన్నీరు గార్చేదాన్ని!

రెండు మాసాలు గడచిపోయినవి.

నిర్మలక్కయ్య అత్తారింటికి వెళ్లిపోయింది. మానసికంగానే గాకుండా దైహికంగా కూడా

## హోంసిని ప్రొజెక్టర్

రు. 15/—



**ఇంటివద్ద అద్భుతమైన వినోదము**

మీ స్వంత యింట్లో మా ప్రొజెక్టరుతో సినిమాలోని సాహస కృత్యములు, ప్రేమకలాపాలు మొదలైనవి చూచి ఆనందించండి. టార్చిలైటు గాని ఎసి డిసి ఎలెక్ట్రిసిటీగాని వాడవచ్చును. ఫిలిం 35 ఎం. ఎం. బొమ్మలు స్క్రీన్ మీద కదులుతూ నాట్యం చేస్తూ వినోదం కలిగిస్తాయి. ధర రు. 15లు. 40అ.ఫిలిం మరియు 4'×3' సైజ్ స్క్రీను.ఫిలించూపించేవిధంఉచితం.పోస్టేజి రు. 4—50 న. పై. అదనం డీలక్సుస్పెషల్ ప్రొజెక్టరు ధర రు. 25 లు 60 అ. ఫిలిం 4'×3' సైజ్ స్క్రీను. ఫిలిం చూపించేవిధం ఉచితం. పోస్టేజ్ రూ. 5/— అదనం. గిరాకీ విశేషంగా[illegible] ఆర్డరు పంపండి.

**HOL[illegible]OOD CINEMA**
**(Regd.),**
**2194, Kal[illegible] Turkman Gate, (7)**
**DELHI-6.**

## మీ అందానికి



**గ్లోరియా** అనే సౌందర్యపోషక ద్రవం, ముడిరూపును పోగొట్టి మీ ముఖానికి, చక్కని లేతదనాన్ని కాంతిని తెచ్చును మొటిమలు, మచ్చలు, ముడుతలు, ఎండకు వచ్చిన నలుపును పోగొట్టి, ముఖాన్ని తెలుపుచేసి మీ అందాన్ని రోజు రోజుకీ ఎక్కువ చేయును మొదటి పూతలోనే కొంత అందము వచ్చును వాడిచూస్తే విడువరు అన్నిషాపులలోను దొరకును

**జనితా ప్రొడక్ట్సు, ఏలూరు, (ఆంధ్ర)**



## మీరు చదవాలి



**జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి**
**అనేక కామ సూత్రాలు:-......రూ 3-50**
**యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు......రూ. 3-50**
**సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు......రూ. 3-50**
**పోష్టు ఖర్చులు చితం, క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీ యింటికి పంపబడును.**

**దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)**


[redacted]

నాలో యేవో మార్పులు వస్తున్నట్లు తోచింది. నిర్మలక్కయ్య గర్భధారణాసమయంలో వున్న తీరు, యేదైనా ఆహారం తీసుకుంటే వమనం కావడం—అవన్నీ నా పరిస్థితికి సరిగ్గా సరిపోయినవని గుర్తించిననాడు మరి ఆగలేక భోరుమని యేడ్చాను! భగవాన్ ఎందుకు నా కీ శిక్ష? రెండు చేతులతోనూ తలకేసి బాదుకున్నాను.

ఆ మరునాడే ఒంటరిగా లేడీ డాక్టర్ వద్దకు వెళ్లటం,. ఆమె నా భుజం మీద మెల్లగా చరచి చిరునవ్వుతో, "మరే రుగ్మతా లేదు. మాతృమూర్తివి కాబోతున్నావు. జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకో!" అంది.

తొలిచూలు పొందిన యే మహిళయైనా ఆ మాటలకు వుబ్బి తబ్బిబ్బై వుండేది. కాని అభాగ్య జీవినైన నాకు పుట్టెడు దుఃఖం ముంచుకొచ్చింది.

మెదడు కరిగేలా యెంతగా ఆలోచించినా, నాకు తోచిన పరిష్కార మార్గ మొక్కటే— అదే ఆత్మహత్య!

మాతాపితరులకు మనసులోనే నమోవాకము లర్పించుకొని ఒకనాటిరాత్రి చప్పుడుగాకుండా యింటినుంచి బయటపడ్డాను. వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నవి. మేఘాచ్ఛాదితమైన ఆకాశం విషాదభరితమైన నాలానే వుంది. రెండు ఫర్లాంగుల దూరంలో రైల్వే స్టేషనుంది. కళ్లు మూసుకొని పట్టాల మధ్య పడుకోవడం కంటె సులభమైన ఆత్మహత్యా మార్గం మరేదీ నా దృష్టికవుపించలేదు. అడుగులు భారంగా పడుతున్నాయ్! అనిర్వచనీయమైన బాధ నా దేహంలోని అణువణువునూ ఆవరించుకొని వున్నట్టుంది. నా జీవితంలోని తుది రంగస్థలం రైల్వే లెవెల్ క్రాసింగ్ ప్రదేశమేనని అడుగులు వేశాను కాని లెవెల్ క్రాసింగ్‌వద్ద పది నిముషాలు అలానే నిలబడ్డ నేను మనుషుల రాకపోకలు గమనించి ప్రయోజనం లేదని స్టేషను వైపు నడిచాను.

నడుస్తున్న నన్ను యెవరో నిలవేసి తర్జనతో బెదిరిస్తూ, "కావాలనుకుంటే నీవు చావు! పాపమై తేనేం! అదంతా నీ కర్మ! కాని మరో జీవిని హత్య చేస్తావా? ఆ హక్కు నీ కెక్కడిది?" అంటూ పాటికి పలుమారు నన్ను ప్రశ్నిస్తున్నట్టుగా ఫీలయ్యాను. కళ్లు నులుముకొని చూచాను. అంధకారం వెక్కిరిస్తోంది. స్టేషన్‌లో ఆగిన ట్రెయిన్ ఫ్లాష్ లైట్, అమాయకుల్ని చూచి వెక్కిరించే అంధకారాన్ని చెవులు పట్టి నులుముతున్నట్టుంది! జీవితంలోని కడపటి క్షణాల్లో ప్రశాంతంగా కళ్లు మూయాలనుకున్న ఆశ నిరాశ అయింది. నాలో సంఘర్షణ బయలుదేరింది. నాలోని మాతృమూర్తి నా సాహసానికి పగ్గాలు వేసి బంధించుతున్నట్లుంది.

నేను ప్లాటుఫారంమీద అడుగు పెట్టడం— గార్డు పచ్చదీపాన్ని చూపుతూ విజిల్ వేయడం—ట్రెయిన్ కూతబెట్టి కదలడం— అన్నీ రెండు క్షణాల వ్యవధిలోనే వరుసగా జరిగినవి. అనుకోకుండా యాంత్రికంగా కదులుతున్న ట్రెయిన్‌లోని అందిన ఒకపెట్టె నెక్కేశాను.

ట్రెయిన్ స్పీడందుకుంది.

అది రెండవ తరగతి పెట్టె. నిర్మానుష్యంగా వుంది! ఏదో పెద్ద 'రిలీఫ్'దొరికినట్టు గట్టిగా నిశ్వసించాను. అప్పటి నా మానసిక పరిస్థితి యేకాంతాన్ని వాంఛిస్తున్నది.ఒంటరిగా కూర్చొని గట్టిగా యేడ్చేందుకు వీలు దొరకడం ఆ సమయంలో నా కొక గొప్పవరం! నిండు కుండలాంటి మేఘ శకలానికి చల్లని గాలి సోకినట్టయింది. నాకు లభ్యమైన యేకాంతం! తలుపులు బిగించి కుషన్ సీటు మీద కూలబడి వెక్కివెక్కి యేడుస్తూ కూర్చున్నాను.

అలా పది నిమిషాలైనా గడచిందో లేదో, "ఎవరమ్మా మీరు ! ఎందుకలా ఏడుస్తున్నారు ? ఏమిటి మీ కొచ్చిన కష్టం !" మృదువైన ఒక మానవ కంఠస్వరం వినిపించి దిగ్భ్రాంతురాలినయ్యాను. నేను తప్ప క్యారేజీలో మరో ప్రాణి లేదు. వేసిన తలుపులు వేసినట్లే వున్నవి. ట్రెయిన్ స్పీడ్‌గా పోతోంది ! ఈ వ్యక్తి లోనికి ఎలా వచ్చాడా యని విస్తుపోతూ అతనివైపు రెండు క్షణాలు పరిశీలనా దృష్టుల్ని బరిపాను. అంగుళం పొడవు పెరిగిన గడ్డం, గుబురు మీసాలు, కొనదేరిన నాశికా, అడవిలా పెరిగి సంస్కారరహితంగావున్న క్రాపు, కాంతివంతమైన కళ్లు—వయస్సు మాత్రం ముప్ఫయి యేళ్లు వుంటుంది ! తెల్లటి పైజామా, పాలనురుగులా ధవళ వర్ణంతో మోకాళ్లవరకు జుబ్బా—మనిషి విచిత్రంగా అవుపిస్తున్నాడు !

బలవంతాన నా దుఃఖాన్ని దిగమ్రింగుకొని తలవంచుకొని కూర్చున్నాను. కాని ఎంత ప్రయత్నించినా నా వెక్కిళ్లను ఆపుకోలేకపోయాను.

అతడు తిరిగి, "ఎవరమ్మా ! మీరు ? దుఃఖాన్ని ఎప్పుడూ ఒంటరిగా హృదయంలో దాచుకోకూడదు ! అలా దాచుకుంటే అది మరింత విస్తరించి జీవితాన్ని ముందుకు సాగనీయదు ! అందుకని వీలైనప్పుడైనా దాన్ని బహిర్గతంచేసి బరువు తగ్గించుకోవాలి !" అని అన్నాడు.

అతని గొంతుకలోని మార్దవత, కళ్లలోని కరుణ, అతను చూపుతున్న సానుభూతి నాలోని భీతిని హరింపచేసినవి. అందుకనే ధైర్యంచేసి, "పెట్టెలోనికి మీ రెలా వచ్చారు ?" అని ప్రశ్నించాను. అతను లేవేటికి వైపు చూపి, "నే నక్కడికి వెళ్లినప్పుడు మీరు వచ్చినట్టు

న్నారు'' అన్నాడు.

నాలోని పుర్విస్మృత కారణాంగా అప్పర్ బెర్త్ మీది అతని లెదర్ బాక్స్, కాంప్‌బెడ్ వున్న సంగతి కూడా గమనించలేక అలా ప్రశ్నించినందుకు ఆ తర్వాత నాలో నేనే సిగ్గుపడ్డాను.

"అమ్మాయీ ! నీ తోబుట్టువుగాని, మరో ఆత్మబంధువుగాని నీ దుఃఖంలో పాలు పంచుకుంటామంటేనో, వీలైతే చేతనైనంతవరకు సహకరిస్తామంటేనో మీరు నిరాకరిస్తారా ?" అని అతడు మరీ బలవంతం చేయటంచేతనూ, అతని మాటల తీరు, ముఖ కవళికలు, అతడు విశ్వాసపాత్రుడైన వ్యక్తిగాను, సహృదయుడైన మనిషిగాను నా కనిపించి, నా దుఃఖగాథను అతనికి వినిపించాను.

నా కథనాన్ని విన్న అతడు ఒక నిడుపైన నిట్టూర్పుని విగిడించాడు. కొన్ని గంటల పాటు అతడి సానునయవాక్కులు విన్న ఫలితంగా నాలో కొద్దిగా ఆత్మవిశ్వాసం జనించింది.

అతని పేరు మాధవరావు. పేరుపొందిన చిత్రకారుడు. శశిరేఖయను యామెను పెళ్ళాడి తన వూహాసుందరి తన యథార్థ జీవితంలో తన అనుంగు నెచ్చెలి అయిందని, ఆనంద వివశుడయ్యాడు. ఆ ప్రేమైక జీవుల మధుర దాంపత్య జీవనానికి రేండేళ్లయినా పూర్తిగా నిండకముందే విధి వారిని వేరు చేసింది. శశిరేఖ మరణంతో అతని మనసంతా వికలమై మనశ్శాంతిలేక గమ్యంలేని సంచారాలు చేస్తున్నాడు !

మాధవరావు తన గాథను వివరించి, "చెల్లీ ! ఆరు మాసాలుగా మనో శాంతి కోసం కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాను. పోతూ పోతూ రేఖ నా మనోశాంతిని కూడ పట్టుకెళ్లిపోయిందనీ, అలభ్యమైన మరి దానికోసం ప్రాకులాడటం వృధాయనీ ఇప్పుడిప్పుడే గ్రహించాను నేను. నా కెవరూ లేరు ! త్రాడులేని బొంగరంలా జీవితలక్ష్యం లేకుండా బ్రతికి ప్రయోజనమేమిటి ? అలాగని బలవన్మరణానికి నేను పాల్పడలేను. కారణం నేను కళాకారుణ్ని ! జీవితంమీద ప్రేమ, మానవత్వంమీద మమకారం నాలో ఏనాడూ సమసిపోవు—" అని మాధవురావుగారు కొద్దిసేపాగారు.

జీవితంలో మొట్టమొదటిసారిగా ఏవో క్రొత్త విషయాల్ని సరిక్రొత్త మానవుని నోటినుంచి వింటున్నట్టుయింది అతని మాటలు. గంభీర ప్రశాంతమై దుఃఖ భారంతో నిండిన అతని ముఖంవైపు అలానే చూస్తూ మౌనంగా అతని మాటలు వింటూ కూర్చున్నాను.


మాధవరావుగారు తిరిగి అన్నారు: "చెల్లీ, జీవితంలో నీవు ఘోరంగా వంచింపబడినా, సమాజం సానుభూతి చూపే బదులు నిన్ను పతితురాలిగా భావించి హీనంగా చూస్తుంది. అందులోనూ నీవు మాతృమూర్తివి కాబోతున్నావు. వంటరి జీవితం నీ కతిప్రమాదకరం ! ఎంత ధైర్యంగా వుండాలనుకున్నా లోకులు కాకుల్లా పొడవటం, ఇకిలింపులు, వెకిలివేషాలు నీ ధైర్యాన్ని నీరుగార్చగలవు. ఆధారంలేని లతలాగవుతుంది బ్రతుకు ! కాబట్టి కనీసం ప్రసవానంతరంవరకైనా నీ కొక రక్షణ కావాలి ! ఆ రక్షణభారాన్ని వహించేందుకు ఈ మాధవరావుకు అవకాశమివ్వు సోదరీ ! లక్ష్యంలేని నా జీవితానికి ఒక లక్ష్యం ఏర్పడ్డట్టుంది. బరువు బాధ్యతలతో పాటు ఒకరకమైన ఆనందంకూడ తద్వారా నాకు లభించి నాలో మార్పు రావచ్చు."

మాధవరావుగారికి నేనేమీ జవాబివ్వలేదు. ఆలోచిస్తూ కూర్చున్నాను. నమ్మదగ్గ వ్యక్తిగానే గాకుండా మానవత్వం మూర్తీభవించినవానిలానే వున్నాడు. అతనో ఒంటరి యువకుడు! ఇరవై ఏళ్లయినా నిండని యువతిని నేను. ఇద్దరము ఎంత పవిత్రంగా వున్నా లోకం దృష్టి వూరుకోదు. లోకంతో పనేమి? కాని మానవ మనస్సు విచిత్రమైంది. ఏనాడూ వూహించని కోరికల్ని కూడ అదొక్కప్పుడు వాంఛిస్తుంది. ఇతనిలోనే మార్పు రావచ్చు— లేదా నాలోనే....... అని నేను ఆలోచనలు పొడిగించుకోబోతున్న సమయంలో మాధవరావు నా ఎదలోని వూహలను చదువుకున్నట్టుగా, "నాకు తెలుసు చెల్లీ నీ ఆలోచనలు! కాని.....వాటికి నేను జవాబియ్య దలచుకోలేదు. నీవు సర్వ స్వతంత్రురాలివి. ఏ క్షణాన్నయినా నా ఎడ నీ కవిశ్వాసం కలుగుతే ఆ క్షణమే నీవు నానుంచి వేరు కావచ్చు. అంతవరకు వుండేందుకు నీ కభ్యంతరం వుండవలసిన అవసరం లేదనుకుంటాను" అన్నాడు.

నా వూహా ధోరణి, అందు కాత డిచ్చిన సంజాయిషీ నన్ను కొద్దిగా సిగ్గుపరచింది. సజల నయనాలతో మాధవరావుగారి ఆహ్వానాన్ని అంగీకరించాను. సోదరుడు లేని లోటును భగవంతు డీ దశలో ఇలా పూరించినందుకు అంత దుఃఖంలోను నే నెంతగా ఉప్పొంగిపోయానో నే నెలా వ్రాయను? కృష్ణా, మాధవరావుగారు మానవమాత్రులుగారు. లోకాతీతులు. కళా తపస్వి. పసిబాలుడి మనస్సులాంటి దతని హృదయం. పెద్దలు సంపాదించిన ఆస్తి గుండా వచ్చే డబ్బు సంసారానికి సరిపోతుంది. అత డెప్పుడూ వూహాలోకాల్లో విహరిస్తూ అందని అందాల్ని అందుకోవాలనీ, అందుకున్న ఆ అందాల్ని తన కుంచెతో చిత్రించాలని ఆరాటపడుతూ వుండేవాడు.

చదువుకున్నదాన్ని. ఏదైనా వుద్యోగం సంపాదించుకొని నా శిశువుని రక్షించుకోగలననీ, నా

(తరువాయి 56 పేజీలో)


దొంగల బారినుండి, అడవి జంతువులనుండి మిమ్ము మీరే కాపాడుకోండి. యాత్రికులకు, వన భోజనాలకు, డ్రామాలకు ఉపయోగకరం. తేలికైన 6 గుండ్ల ఆటోమటిక్ రివాల్వరు. దాని రవ్వలు కన్నులకు మిరుమిట్లు గొల్పును.

| 778 | 889 | 1001 |
|---|---|---|
| రు. 6/50 | రు. 8/50 | రు. 13/50 |

25 తోటాలు ఉచితం

అదనంగా 100 తోటాలు రు. 5—తోలు సంచి రు. 6—లైసెన్సు అవసరంలేదు

పోస్టేజి రు. 2—అదనం

**INDIAN CHAMBER OF SCIENCE,**
**(P.-APW) Julhundur City.**

స్థాపితం 1920

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)

గోపాలపురం తూ. గో. జిల్లా

కుష్టు బొల్లి మేహపాడ వగైరా చర్మ సుఖ వ్యాధులకు శాస్త్రీయ ప్రత్యేక చికిత్స.

ఆయుర్వేద ఔషధములు లభించును

→ కేటలాగు సలహా ఉచితము

బ్రాంచీలు : నెల్లూరు — కాపువీధి, సికింద్రాబాద్ — 3560 కింగ్సువే

సినిమా నటులు

మీరు సినీకారులుగాచేరి, నెలకు మంచివరుమానం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

**BOMBAY FILM SERVICE**
**(W.A.P.) Phagwara (N.R.)**

రక్షణ భారాన్ని చాలకాలం ఆయనమీద వేయు రాదనీ నిశ్చయించుకొనే నేను మొదట అతని ఆహ్వానాన్ని అంగీకరించాను. కాని......జీవితమంటే మాధవరావు నిర్లిప్తత, స్వంత చెల్లెకంటె ప్రేమా సౌహార్దాలు నామీద చూపటం నన్ను పూర్తిగా మార్చేసినవి. అతడంటే ఒక రకమైన ఆత్మీయత నాలో జనించింది. ఆ మానవుడి అనుదిన అవసరాలు గమనిస్తూ సంసారాన్ని నిర్వహించే వారెవరైనా లేకపోతే అత డేమైపోతాడో యని అనిపించింది. కృష్ణా! నీవూ, మాధవరావుగారూ నా దృష్టి పథాని కొకటిగానే అవుపిస్తారు.

లోకం మా యిద్దర్నీ భార్యాభర్తలనుకొంది. నీవు మాధవరావుగారి పుత్రుడవనే అందరూ భావిస్తున్నారు. సమాజంలో నీ భవిష్యత్తుకు అలాంటి భావన వుండడమే యెంతో దోహద

## ఆత్మార్పణ

(13వ పేజీ తరువాయి)

కారి కావాలనే మాధవరావు అలాంటి బాధ్యత నెత్తిన వేసుకున్నాడు. ఆత్మవిశ్వాసము, పవిత్రత మన హృదయాల్లో వుండాలేగాని లోకం ఎలా భావిస్తే మనకేం? ఎవరి పెట్టు పోతల్లోనూ మనం లేము! మన మెందుకని భయపడాలి? ఇలా మాట్లాడేవారు మాధవ రావుగారు.

కృష్ణా! నా జీవితంలో ఆనందం ఏనాడో అస్తమయింది. అయినా, మాతృమూర్తిగా నా బాధ్యత గుర్తించడం చేత యెప్పుడో బలవన్మరణానికి గురి కావలసిన నేను నీకోసం బ్రతికాను. భగవత్కారుణ మాధవరావురూపంలో మన కండగావచ్చి నిలిచింది. నీవు వున్నతుడవయ్యావు. జీవితంలో నా ఏకైక వాంఛ నెరవేరింది. ప్రపంచాన్ని, మాధవ రావుగారూ, నేనూ లెక్కపెట్టకపోవచ్చు! కాని, జీవన ప్రాంగణంలో ఇప్పుడిప్పుడే అడుగిడుతున్న నీవు ప్రపంచాన్ని లెక్కచేయక తప్పదు నాయనా!

రాధ తండ్రి చెప్పినట్టే కాదు, నిజంగా లోకం దృష్టిలో తల్లి పతితురాలు! నైతిక విలువలు నానాటికీ హరించిపోయే యీ సమాజంలో నా పవిత్రత, ఆత్మ విశ్వాసాన్ని యెవరు నమ్మగలరు?

నీ కోసం బ్రతికి, నీ వున్నతిని లక్ష్యిస్తూ జీవించి, నీవే నా సర్వస్వం అనుకొన్న నేను యీనాడు నీ ప్రేమకు, తద్వారా నీ జీవన ప్రగతికి ప్రతిబంధకం కావటం సహించలేను నాయనా!

మాధవరావుగారి చిత్రానికి అంతర్జాతీయ బహుమానం లభించటం, విదేశాల్లో ఆయనకు సన్మానోత్సవాలు జరుగుతూ ఉండటం ఈ సమయంలోనే తటస్థించింది. చాలు, నా జీవితం ధన్యమయింది. ఆయనకు నా ప్రణామాలు అందజేయి!

రాధను పెళ్లాడి జీవిత రథాన్ని పూలబాట మీదలా ఆనందంగా గడపాలని నిర్దేశించటమో, అర్థించటమో యేమైనా అనుకో, అదే నా చివరి కోరిక కృష్ణా! రాధాకృష్ణుల్లా అన్యోన్యంగా జీవిస్తారనే నా ఆకాంక్ష! తల్లి చివరికాంక్షను నెరవేర్చే పుత్రుడే మా చిన్నారి కృష్ణుడని నాకు విశ్వాసం వుంది. నేను ఆనందంగా మరణిస్తున్నాను. కాబట్టి నాకొరకై విచారించకు."

"నీ తల్లి"

ఉత్తరం ముగించి మొదలు తెగిన తరువులా జానకమ్మ శవం మీద విరుచుకపడి విలపిస్తూ— "అమ్మా! అమ్మా!" అంటూ కృష్ణమూర్తి దబదబ తల బాదుకున్నాడు. ★

ఉపాధ్యాయుడు—గాంధీగారు పాలు త్రాగి ఆరు నెలలు ఉన్నారు. . . .

సురేష్—మా చెల్లాయి రెండేళ్ళు ఉందండి. . . . .


—'సుబ్రాయన్'
(తణుకు)


హెడంజా




మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

లిటిల్స్
ఓరియంటల్
బామ్



డెబ్బయి అయిదు సంవత్సరాలకుపైగా, సమస్తమైన జలుబులను, పోటులను, నొప్పులను నివారించుటలో నమ్మకమైన మందు

లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2.

ESTD-1888 LITTLE'S QUALITY PRODUCTS

LOB-509